మహబూబ్‌నగర్

వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# కంటి వెలుగులు

- కంటి పరీక్షలకు సర్కార్ సన్నద్ధం
- మరో విడుత నిర్వహణకు శ్రీకారం
- ఈనెల 18నుంచి 30 వరకు పరీక్షలు
- నేటి నుంచి అవగాహన కార్యక్రమాలు
- జీపీల్లో 100 రోజుల స్పెషల్ డ్రైవ్



కంటి వెలుగులో భాగంగా పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది (ఫైల్)

**కంటి సంబంధిత సమస్యలతో ఎవరూ కూడా ఇబ్బందులు పడొద్దని పేదలను సకల జనులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, కళ్లద్దాలు పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టిన పథకం కంటి వెలుగు. మొదటి విడుదల విజయ వంతంగా పూర్తి చేయగా మరో విడుత రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు నిర్వహించేందుకు సన్నద్ధమైంది. ఈనెల 18 నుంచి 30కంటి వైద్య పరీక్షలు నిర్వహించనుండగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. గ్రామ పంచాయతీ, పీహెచ్‌సీల్లో 100 రోజుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నారు. ఉమ్మడి జిల్లాలో 38లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించగమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించారు.**

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి8, ప్రభాతవార్త:** ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా సర్కార్ అడుగులు వేస్తున్నది. రెండో విడుత కంటి వెలుగు పరీక్షలు నిర్వహించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది. 2018 ఆగస్టు 15న తొలి విడుదల ప్రారంభించి విజయవంతం చేయ గా మరో విడుదల పథకం అమలు చేసేందుకు కార్యా చరణ సిద్ధ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్నా పెద్దగా పట్టించుకోరు. అది కాస్త పెరిగి కంటి చూపు కోల్పో యే ప్రమాదం కూడా జరగవచ్చు. ఈ ప్రమాదాన్ని గుర్తించిన ప్రభుత్వం పేదలకు ఉచితంగా పరీక్షలు నిర్వ హించేందుకు నిర్ణయించింది. ఈమేరకు 18 ఏండ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి మందులు, కంటి అద్దాలు ఉచితంగా పంపిఎణీ చేయాలని ఆదే శించింది. ఈమేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది.



**సామూహికంగా స్క్రీనింగ్:** సామూహిక స్క్రీనింగ్ నిర్వ హించి, పేద రోగులకు ఉచితంగా నాణ్యమైన కళ్లద్దాల పంపిణీ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగనున్నది. 100 రోజులకు నిరతరంగా ప్రభుత్వ సెలవులు మినహా, సోమవారం నుంచి శుక్రవారం వరకు జీపీలు, పీహెచ్‌సీల్లో పరీక్షలు నిర్వహించేందుకు డీఎంహెచ్‌వోలకు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడుతతో పోల్చితే మరింత పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహణకు దాదాపు రెట్టింపు సంఖ్యలో బృందాలను ఏర్పాటు చేసిం ది. పకడ్బందీగా ఏర్పాట్లు చేసేలా ఆదేశాలు జారీ చేసింది. ఉమ్మడి జిల్లాలో 46లక్షల జనాభా ఉన్నట్లు అంచనా. ఈమేరకు 18ఏండ్లు నిండిన వారు 38లక్షల 68వేల వరకు ఉన్నట్లు అధికారలు లెక్కలు చెబుతున్నాయి. ఈమేరకు వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**కలెక్టర్ సమీక్ష:** కంటి వెలుగు పథకం అమలుపై మహబూబ్‌నగర్ కలెక్టర్ వెంకట్రావు ఇప్పటికే పలు మార్లు సమీక్ష నిర్వహించారు. అధికారులు సమర్థ వంతంగా పని చేయాలని ఆదేశించారు. రెండో విడుదల కంటి వెలుగు కార్యక్రమానికి 32 బృందా లను ఏర్పాటు చేశారు. 2,3 మండలాల్లో జనాభా అత్యధికంగా ఉన్న కారణంగా కొన్ని బృందాలను పెంచనున్నట్లు వెల్లడించారు. ఈమేరకు జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరూ పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోనున్నారు.

## సర్పంచుల సమస్యలపై పోరాడుతాం

**నేటి చలో హైదరాబాద్‌కు తరలిరండి: టీపీసీసీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి**



మాట్లాడుతున్న టీపీసీసీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జనవరి6, ప్రభాతవార్త:** సర్పంచుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, నేడు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమానికి సర్పం చులు అధిక సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు జి మధుసూదన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాల యంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాటా ్లడారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలో ఎతం, సర్పంచుల విధులు, నిధుల కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాటం లో భాగస్వాములు కావాలనని కోరారు. రాష్ట్రంలోని 12751 గ్రామ పంచాయ తీల్లోని సర్పంచుల హక్కులను రాష్ట్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. కేంద్రం 15వ ఆర్థిక సంఘం నుంచి విడుదల చేసిన 35వేల కోట్ల నిధులను దొంగచాటున వేరే ఖాతాల్లోకి బదిలీ చేసిందని ఆరోపించారు. జీపీలకు ప్రతి నెలా విడుదల చేయాల్సిన 250 కోట్ల నిధులు ఇవ్వకపోవడంతో సిబ్బంది జీత భత్యాలు, మౌలిక సదుపాయాల కల్పనకు ఇబ్బందిగా మారి పంచాయతీల పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. 15 ఆర్థిక సంఘం నిధులు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేసి పంచాయతీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మహబూబ్‌నగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్ర మంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఎర్రశేఖర్, ప్రధాన కార్యదర్శి, వినోద్, సీనియర్ నాయకుడు చంద్రకుమార్‌గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వసంత రాఘవేందర్‌రాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జహీర్‌అక్తర్, పట్టణాధ్యక్షుడు సిరాజ్‌ఖాద్రి, యూత్ కాంగ్రెస్ మహబూబ్‌నగర్ అసెంబ్లీ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

## మార్చినెల నాటికి 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి


- పనులను పరిశీలించిన అలంపూర్ ఎమ్మెల్యే



100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం

**ఇటిక్యాల, జనవరి 8 ప్రభాతవార్త:** మార్చి నెలాఖరు నాటికి అలంపూర్ చౌరస్తాలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులు పూర్తవుతాయని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. ఆదివారం 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్చి నెలాఖరు నాటికి ఆసుపత్రి భవన నిర్మాణ పనులు పూర్తవుతాయని త్వరలోనే ఆసుపత్రిని ప్రారంభించేందుకు అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం కెసిఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు కృషితో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని ఆసుపత్రి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే నియోజకవర్గ ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో చికిత్స అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అలంపూర్ నియోజకవర్గ ప్రజల తరపున 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేసినందుకు సీఎం కెసిఆర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించిన వనపర్తి మార్కెట్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్



కాళేశ్వరాన్ని సందర్శించిన వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్

**వనపర్తి టౌన్, జనవరి 8 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రతిష్టా త్మకంగా తీసుకొని ప్రపంచంలోనే అత్యంత స్వల్ప వ్యవధిలో నిర్మించినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టును లోని మేటిగడ్డ పంపింగ్ హౌస్ అన్నారు. రిజర్వాయర్ మీటింగ్ రిజర్వాయర్ లను మార్కెట్ చైర్మెన్ రమేష్ గౌడ్, వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ వారి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి పెద్దపీటగా పని చేస్తున్న టువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం తో పాటు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా అత్యంత వేగంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణం తలపెట్టి అనతి కాలంలోనే పనులు పూర్తయ్యే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. భారతదేశానికి వెన్నముక అయినటువంటి రైతు ప్రభు త్వంగా నిలిచిన కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రామేశ్వర్ రెడ్డి, లెగిసెట్టి రమేష్, చల్లా రాజశేఖర్, నూకల సురేష్, బాదం పాండు, రాము, నూకల విజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు

**కల్వకుర్తి, జనవరి 8, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటిశుద్ధి కేంద్రాన్ని జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు శుద్ధ జలాలు అందించాలనే లక్ష్యంతో మంచినీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బీజేపీ నాయకులు ఉన్నారు.

## అంధుల జీవితం నేటి సమాజానికి ఆదర్శం

- దివ్యాంగులకు రూ. 3016 పింఛన్ ఇచ్చిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే
- ఇటీవలే దివ్యాంగులకు ప్రత్యేక శాఖ ఏర్పాటు
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల టౌన్, జనవరి 8 ప్రభాతవార్త :** గద్వాలలో ఘనంగా డా. లూయిస్ బ్రెయిలీ 214 జయంతి వేడుకలు నిర్వహించారు. వేడుకలను గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ ఫంక్షన్ హాల్‌లో డా. లూయిస్ బ్రెయిలీ 214వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష ్ణమోహ్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ సరిత హాజరయ్యారు. డా. లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేకు ఆర్గనైజేషన్ ప్రోగ్రాం సభ్యుడు, ప్రధాన కార్యదర్శి అశోక్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌కట్ చేశారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు టిఫిన్ బాక్సులను పంపిణీ చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లా డుతూ నేటి సమాజంలో చిన్న చిన్న సమస్యలను తలకు మించిన భారంగా భావిస్తూ వాటిని ఎదుర్కోలేక తనువు చాలిస్తున్న ఎంతో మంది యువతకు అంధుల జీవితాలు నేటి యువతకు ఆదర్శప్రాయమని కొనియా



విద్యార్థినీ, విద్యార్థులకు టిఫిన్ బాక్సులు అందజేస్తున్న దృశ్యం



కేక్ కట్‌చేసి తినిపిస్తున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

డారు. రెండు కళ్లు కనిపించకపోయినా ఆరు చుక్కల లిపితో అక్షరాలను ఆయుధంగా చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. అంధులకు జీవితాన్నిచ్చిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభ్వుం ఏర్పాటు తర్వాత దివ్యాం గులకు రూ. 3016 పెన్షన్ ఇచ్చిన ఘనత దక్కుతుందన్నారు. అలాగే నేరుగా వారి సమస్యలు పరిష్క రించేందుకు ఇటీవల దివ్యాంగులకు ప్రత్యేక శాఖను ఏర్పాటు చేశారని తెలియజేశారు. అంధుల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అలాగే మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నా నిరంతరం నా దృష్టికి తీసకురావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపి విజయ్, జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, నరహరిగౌడ్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు రాముడు, టౌన్ పార్టీ ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, అజయ్, రిజ్వాన్, కురుమన్న, భగీరథ, వంశీ, రాజు, అంధుల పాఠశాల ప్రిన్సిపల్ రంగన్న, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి

- క్రీడలు స్నేహ బంధాన్ని పెంచుతాయి: ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త:** క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే నిజమైన క్రీడాకారులుగా రాణించగలుగుతారని ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడలు స్నేహబంధాన్ని పెంచుతాయని ఆయన అన్నారు. బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్య అతిథిగా హజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఓటమి గెలుపుకు నాంది అని, ప్రతి క్రీడాకారుడు ఓటమి చెందితే నిరుత్సాహ పడవద్దని, భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధించేందుకు అవకాశాలు కలిసి వస్తాయని భావించి క్రీడాకారులతో స్నేహ పూర్వకంగా కలిసి మెలిసి ఉండాలన్నారు. క్రీడల వల్ల ఎక్కడో ఉన్న వ్యక్తులతో పరిచయాలు ఏర్పడి స్నేహబంధాలు ధృడంగా మారి ఎన్నో అవకాశాలు కలిసి వస్తాయని, వాటితో అభివృద్ధి చెందేందుకు కూడా ఉపయోగపడుతాయని వారు పేర్కొన్నారు. గ్రామీణ క్రీడలను పెంపొందించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులకు, గ్రామ యువకులకు పొత్సాహం కల్పించి క్రీడలను మరుగున పడకుండా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఎంతైన ఉందన్నారు. క్రీడా పోటీలకు హాజరైన ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజును క్రీడాకారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్రీడా నిర్వాహకులు తదితరులు ఉన్నారు.



ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజును సన్మానిస్తున్న క్రీడాకారులు



మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సన్మానిస్తున్న జిల్లా యాదవ నాయకులు

## మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన యాదవులు

**వనపర్తి టౌన్, జనవరి 8 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం యాదవులకు హైదరాబాద్ లోని కోకపేటలో ఐదు ఎకరాలకు ఐదు ఎకరాల స్థలాన్ని రూ. ఐదు కోట్ల విలువైన యాదవభవనాన్ని మంజూరు చేసింది. భవన నిర్మాణ పనులను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రాజ్యసభ బడుగుల లింగయ్య యాదవ్ కార్పోరేషన్ చైర్మెన్ బాలరాజు యాదవ్ రాష్ట్రస్థాయి యాదవ నాయకులతో కలిసి ఆ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి వెంబడి మున్సిపల్ చైర్మెన్, జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా గొర్రెల కాపరుల చైర్మెన్ పెండెం కురుమూర్తి యాదవ్, పెబ్బేరు మున్సిపల్ వైస్ చైర్మెన్ కర్రె స్వామి యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్, జిల్లా గొర్రెల కాపరుల వైస్ చైర్మెన్ కందూరు చంద్రయ్య యాదవ్, డైరెక్టర్ రాజశేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ విష్ణు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 25 ఏండ్ల అపూర్వ కలయిక..

● పెద్దమందడి జిల్లా పరిషత్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో కలిసిన బాల్య మిత్రులు

**పెద్దమందడి,జనవరి 8 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ పెద్దమందడి పాఠశాలలో 1996-97 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసి వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల వేదికపై కలుసుకున్నారు. ఈ సందర్భంగా బాల్య మిత్రులు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకోని ఆనందంగా గడిపారు. బాల్యమిత్రలకు ఏదైన ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ఐక్యంగా ఉండి ఆర్థికంగా చేయూతనిచ్చి ఆదుకుంటున్న మిత్రులందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మిత్రులకు ఎలాంటి అవసరం వచ్చిన తమ వంతుగా దుకుంటామని ముక్తకంఠంతో ఏకీభవించారు. వీరేశ్, కొండన్న యాదవ్, ఆనంద్, శశికళ, రాజవర్ధన్ రెడ్డి, కురుమయ్య, ప్రవీణ్, బాలకృష్ణ, గోవర్ధన్,మాధవి,మాధవి, అంజియాదవ్,పరమేష్,నాగలక్ష్మి, వెంకటేష్, రామకృష్ణ, దేవేందర్, కురుమూర్తి, భాగ్య, లక్ష్మి, దీపిక, రమేష్, రాజు, గోవర్ధన్ పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే మహాసభలకు తరలిన జర్నలిస్టులు



టీయూడబ్ల్యూజే మహాసభలకు తరలి వెళ్తున్న జర్నలిస్టులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ పటాన్ చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ద్వితీయ మహాసభ, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయూ 10వ ప్లీనరీకి నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి యూనియన్ నాయకులు భారీగా తరలివెళ్లారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాలతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి జర్నలిస్టులు తరలివెళ్లారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మహాసభలకు వెళ్లే వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో జెమిని సురేష్, దినకర్‌రావు, చంద్రశేఖర్ రావు, అహ్మదుల్లాఖాన్, రాజేష్‌గౌడ్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై దాడి చేసిన బీఆర్ఎస్ వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజినపల్లి మండలం మమ్మాయిపల్లి గ్రామంలోని మార్కండేయ ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ నాయకులు దాడి చేశారు. దాడి ఘటనను ఖండిస్తూ మాజీ మంత్రి వర్యులు డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి, డీసీసీ జిల్లా అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా నాయకులు జగదీశ్వర్ రావుతో పాటు మరికొంత మంది నాయకులతో కలిసి ఆదివారం అడిషనల్ ఎస్పీ రామేశ్వర్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన నాయకులపై దాడి చేయడం హేయమైన చర్య అని, దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 12,13 తేదీలలో కబడ్డి పోటీలు

**ఇటిక్యాల,జనవరి 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో సంక్రాంతి పండగ సందర్భంగా ఈ నెల 12,13 తేదీలలో ఓపెన్ టు ఆల్ కబడ్డి టోర్నమెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నాగరాజు యాదవ్, దశరథం సాగర్, అబ్దుల్లా, అశోక్‌కుమార్, కిశోర్‌లు తెలిపారు. మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు సోమనాద్రి విదేశాలలో స్థిరపడిన ఆయన తల్లి జ్ఞాపకార్థం పోతురాజు శంకరమ్మ సేవాదళ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12,13 వ తేదీలలో ఎర్రబలి చౌరస్తాలో ఓపెన్ టు ఆల్ కబడ్డి టోర్నమెంట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 11వ తేదీ సాయంత్రంలోగా ఎంట్రీ ఫీజు రూ. 500లు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి దాత ఎన్నారై పోతురాజు సోమనాద్రి ముందుకు రాగా, మొదటి బహుమతి రూ. 25,116, రెండవ బహుమతి రూ. 15,116, మూడవ బహుమతి రూ.10,116లు, నాలుగో బహుమతి రూ.5,116లు క్రీడాకారులకు అందిస్తున్నట్లు వారు తెలిపారు. నిబంధనలప్రకారం క్రీడలనుకొనసాగిస్తున్నట్లుఇతర సమాచారం కొరకు 9381133750, 95508 56143, 8247594779 నంబర్లను సంప్రదించవచ్చని వారు వివరించారు.

## సీఎం కెసిఆర్ ప్రధాని కావాలని ప్రగతి భవన్‌కు పాదయాత్ర

**ఇటిక్యాల,జనవరి 8 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ మండల పరిధిలోని వేముల గ్రామానికి చెందిన మాజీ సీఆర్పీ జవాన్ ఆనంద్ ఆదివారం గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రగతి భవన్‌కు పాదయాత్ర ప్రారంభించారు. ఆనంద్ పాద యాత్రకు మద్దతుగా మండల భారాసాపార్టీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, శ్యామ్‌రావు, మహేష్ యాదవ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి సీఎం కెసిఆర్ చిత్రప టానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆనంద్ పాదయాత్ర ప్రగతి భవన్‌కు ప్రారంభించారు. మూడురోజుల్లో ప్రగతి భవన్‌కు చేరుకునేలా ఆనంద్ పాదయాత్ర సాగించనున్నారు. కార్యక్రమంలో పరశురాం, కిరణ్, దేవదాసు, నర సింహ,రాము,రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సతీమణి

**పెబ్బేరు,జనవరి 8 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం రాంపురం గ్రామానికి చెందిన తెరాస సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్ ఆకస్మికంగా గుండెపోటుతో మరణించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి రాంపురంలో మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్ భౌతిక ఖాయానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.గోపాల్ యాదవ్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.



గోపాల్ యాదవ్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న సింగిరెడ్డి వాసంతి

# ఎంపీపీ మేఘారెడ్డి జన్మదినం.. ఊరూర సంబరం

● దేవాలయాల్లో పూజలతో, కేకును కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



ఎంపీపీ మేఘారెడ్డి

పెద్దమందడి,జనవరి 8 ప్రభాతవార్త: పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఊరూర సంబరంగా కొనసాగాయి. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు మండలం లోని జగ త్పల్లి, మనిగిళ్ల, పెద్దమందడి, అల్వాల, మోజర్ల, మద్దిగట్ట,అ మ్మపల్లి, చిలకటోనిపల్లి, బలీద్‌పల్లి, వెల్టూరు, గట్లఖానాపూర్, మంగంపల్లి, వీరాయిపల్లి, చిన్నమందడి గ్రామాల్లో కేకులు కట్ చేసి మేఘా రెడ్డి జన్మదినాన్న జరుపుకున్నారు. ఎంపీపీ ఆదివారం ఉదయం మండల పరిధిలోని జంగమాయిపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన కొమ్ముల గట్టు వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యే పూజలు చేశారు. అక్కడే బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కేకు కట్ చేశారు. అనంతరం మంగంపల్లి లోని ఆయన స్వగృహంలో ఎంపీపీ ని మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ మండలంలో సాగునీటి రాక కోసం కాల్వలు తవ్వి రైతాంగానికి సాగునీరు అందించిన మేఘారెడ్డి కి మండల ప్రజతు ఎంతో రుణపడి ఉంటారని బీఆర్ఎస్ నాయకులు కొనియాడారు. భవిష్యత్ లో రైతులు మండల ప్రజల కోసం పని చేయాల్సిన అవసరం ఎంపీపీ కి ఎంతైన ఉందని అన్నారు. మండలంలోనే కాకుండా వనపర్తి నియోజకవర్గంలోని పలు మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై ఎంపీపీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జగత్పల్లి సర్పంచ్ అనంత మద్దిలేటి, సుఖేందర్ రెడ్డి, కొండన్న,ఎంపీటీసీ బుచ్చన్న, మనిగిళ్ల సర్పంచ్ సరిత తిరుపతి రెడ్డి, గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షులు వెంకటయ్య ముదిరాజ్, పెద్దమందడి బీఆర్ఎస్ నాయకులు టైలర్ రవి, అల్వాల సర్పంచ్ సువర్ణ జగన్‌మోహన్ రెడ్డి, మద్దిగట్ట సర్పంచ్ సుజాత బసవరాజు, మాజీ ఎంపీటీసీ రాంచంద్రయ్య గౌడ్, నాగేష్ యాదవ్,అమ్మపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, సిగింల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాలు, మోజర్ల సర్పంచ్ సునిత తిరుపతయ్య, వైస్ ఎంపీపీ రఘుప్రసాద్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రెడ్డి, చిలకటోనిపల్లి సర్పంచ్ పద్మ కృష్ణయ్య, డీలర్ శ్రీని వాసులు, బలీద్‌పల్లి నాయకులు శ్రీధర్, వేణు యాదవ్, తిరుపతయ్య, వెల్టూరు బీఆర్ఎస్ నాయకులు గుండెల ఆంజనేయులుతో పాటు గట్టఖానాపూర్, వీరాయిపల్లి, దొడగుంటపల్లి, చిన్నమందడి గ్రామా ల్లో కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.



మంగంపల్లిలో మేఘారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న మండలంలోని బీఆర్ఎస్ నాయకులు



మనిగిళ్లలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు





జగత్పల్లిలో కేకు కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు



అడ్డాకుల మండలం బలీద్‌పల్లిలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

# 22 నుండి 26 వరకు జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాలు

భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సహాయక చర్యలు పూర్తిస్థాయిలో చేపట్టాలి: అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం

**ఇటిక్యాల,జనవరి 08 ప్రభాతవార్త :** జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుండి 26వ తేదీ వరకు అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నట్లు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం, ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ యువ పురందర్‌కుమార్‌లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం అలంపూర్ ఎమ్మెల్యే జోగులాంబ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆహ్వాన పత్రిక, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ,అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సహాయక చర్యలు పూర్తిస్థాయిలో చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మనోరమ, ఈఓ పురందర కుమార్, బారాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జోగులాంబ అమ్మవారి ఆహ్వాన పత్రిక, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

# మహిళల ఓట్లకు తగ్గ సీట్లు ఇవ్వాలి

భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు, మాజీ సర్పంచ్ పి.కళావతమ్మ

**వనపర్తి టౌన్,జనవరి 08 ప్రభాతవార్త:** పార్లమెంటు, అసెంబ్లీ చట్టసభల్లో మహిళల ఓట్లకు తగ్గట్టు సీట్లు ఇవ్వాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు, మాజీ సర్పంచ్ పి.కళావతమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం వనపర్తి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ మహిళా శక్తి పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా తాజా ఓట్ల లెక్కల ప్రకారం ఆరు చోట్ల మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారని అన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో 682 నారాయణపేటలో 948 మక్తల్ లో 2271, గద్వాల్ లో 2270, అలంపూర్ లో 415, కొడంగల్ లో 530, ఓట్లు పురుషులకంటే అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. మక్తల్ లో అత్యధికంగా మహిళా ఓటర్లు ఉన్నారని ఆ తరువాత స్థానం గద్వాలదని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలు మహిళా ఓటర్లు అధికరంగా గల చోట్ల వారికే సీట్లు కేటాయించడం ప్రజాస్వామిక పద్ధతి ప్రకారం న్యాయమని అన్నారు. అప్పుడే చట్టసభల ద్వారా మహిళల హక్కులు సాధన సాధ్యమని అన్నారు. చట్టసభల్లో పురుష ఆధిక్యత వల్లనే మహిళలకు 33% రిజర్వేషన్ చట్టం ఆమోదం పొందడంలేదని అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూమిలో సగం ఆకాశంలో సగం అన్నది మాటలకే పరిమితం అని ఆచరణలో శూన్యమని ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఒక్క మహిళ ఎమ్మెల్యే ఎంపీ లేకపోవడం నిదర్శనమని అన్నారు. గర్భంలో ఆడ శిశువులను చంపేస్తున్నారని వాపోయారు. జనాభా స్త్రీ, పురుషులు సమాన స్థాయిలో ఉండడం క్షేమని అన్నారు. పురుషులకు సమానంగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని గుర్తు చేశారు.ఈ సమావేశంలో నాయకులు జయమ్మ, వెంకటమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కళావతమ్మ

# మతోన్మాదుల ఆగడాలను అరికట్టాలి

-రాజ్యాంగ హక్కులను రక్షించుకోవాలి: కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జనవరి 8, ప్రభాతవార్త:** దేశంలో రాష్ట్రంలో మతోన్మాదుల ఆగడాలు ఉద్రిక్తత పరిస్థితులను సృష్టిస్తున్నాయని, భావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగ విలువలు ధ్వంసమవుతున్నాయని, మతోన్మాదాన్ని మట్టుపెట్టి రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు.ఆదివారం నాగర్‌కర్నూల్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన కులం, వర్గం అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో విద్య, వైద్యం, ఉపాధి వందిఅంశాలు చర్చకు రాకుండామతాన్ని, దేవుడిని రాజకీయాల్లోకి జొప్పించి విద్వేశ పూరిత వాతావరణం సృష్టిస్తున్నారని, ఇది దేశ సమైక్యతకు భారీ నష్టం చేకూరుస్తుందన్నారు. విమర్శ చేసిన ప్రతి ఒక్కరిని ఏదో ఒక రూపంలో హింసిస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయ శిక్షణ తరగతులకు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శిగా పులిజాల పరుశరాములు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. మతం మతోన్మాదం అనే అంశంపై సీఐటీయూ రాష్ట్ర నాయకులు వీరాంజనేయులు కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశణ్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.హన్మంతు, నందిపేట భాస్కర్, అశోక్, జగన్, హన్మంతు, శివ, జిల్లా, మండల కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# అస్తవ్యస్తంగా గ్రామ పంచాయతీ వ్యవస్థ

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్
- అప్పుల బాధతో కన్నీరు మున్నీరవుతున్న గ్రామ సర్పంచ్
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైన్యం
- పల్లె నిద్రలో పలు సమస్యల వెల్లువ





సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్

**ధరూర్,జనవరి 8 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వామన్ పల్లి గ్రామ పంచాయతీలో గ్రామ అభివృద్ధి అస్తవ్యస్తంగా మారిందని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ అన్నారు. శనివారం రాత్రి రెండో విడత పల్లె నిద్రలో భాగంగా మండల పరిధిలోని జీరబండ సమావేశం నిర్వహించిన అనంతరం వామన్‌పల్లి గ్రామంలో రాత్రి ఆయన అక్కడే బసచేశారు. మరుసటిరోజు ఉదయం ఆయన ప్రతి కాలనీలో పర్యటిస్తూ గ్రామ ప్రజలను గ్రామ ంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సమస్యలను ఆయనకు వివరిస్తూ నూతనంగా ఏర్పడిన వామన్ పల్లి గ్రామ పంచాయతీలో ఇప్పటివరకు అద్దె భవనంలోనే పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తూ, అప్పట్లో రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలు పంచాయతీని ఏకగ్రీవంగా నిర్ణయించినప్పటికి రూ. 25 లక్షల నిధులు పంచాయతీకి ఇస్తున్నామని హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఆ గ్రామంలో ఎలాంటి కార్యరూపం దాల్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి అడ్డుపడుతున్నారని గ్రామస్తులు ఆయనకు క్లుప్తంగా వివరించారు. క్రీడా మైదానంలో పిచ్చి మొక్కలు మొలిచి ఆమైదానం కేవలం ముళ్లపొదలకే పరి మితమైందని పిల్లలకు ఆ స్థలాన్ని క్రీడా మైదానం ఏర్పాటు చేయకుండా గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. అలాగే డంపింగ్ యార్డులో చెత్త తరలించని పరిస్థితి ఏర్పడిందని, గతంలో ఇచ్చిన హామీలలో గ్రామ వార్డులలో సిసి రోడ్లు వేస్తామని ఇప్పటివరకు ఎలాంటి పనులు చేపట్టకుండా కేవలం తమను ఓటు బ్యాంకుగా వినియోగించుకుని ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా మోసం చేస్తున్నారని గ్రామస్తులు మండి పడ్డారు. గ్రామ పంచాయతీ అయినప్పటి నుండి ఇప్పటివరకు గ్రామంలో ఎలాంటి దేవాలయాలు గాని గ్రామ బొడ్రాయి కానీ లేదని అన్నారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్‌ను వివరాలు అడిగి తెలుసుకోగా ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రంజిత్‌కుమార్‌కు వివరిస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యలు వాస్తవమేనని దీనికి పంచాయతీ కార్యదర్శి పూర్తిగా గ్రామా భివృద్ధికి తోడ్పడకుండా నాకు సహకరించడం లేదని అడుగడుగునా అభివృద్ధి పనులకు అడ్డుపడుతూ నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై అధికారులకు తెలియజేసినప్పటికి తమ ఫలితం శూన్యంగా మారిందని రంజిత్‌కుమార్‌కు వివరించారు. ఈసందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో అనేక రకాలుగా గ్రామస్తులు ఇబ్బందులు పడుతూ గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలు ఎన్నుకున్న గ్రామ సర్పంచ్‌కు సహకరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే ఈ విషయంపై స్పందించి గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్‌కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వ ర్యంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వామన్‌పల్లి రంగస్వామి, ధరూర్ మండల అధ్యక్షులు నెట్టెంపాడుగోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, మండల కార్యదర్శి రాము,సుదర్శన్, నాయకులు మద్దిలేటి, నర్సింహులు,అశోక్, జనార్ధన, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, కార్యదర్శి తిమ్మప్ప, నాయకులు ప్రేమ్‌రాజ్, లక్ష్మన్న, ఆశన్న, భూపతినాయుడు, తిమ్మప్ప, కెటిదొడ్డి మండల నాయకులు అంజి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నేడు హైదరాబాద్ బస్సు పున:ప్రారంభం



వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ పరమేశ్వరి పులబొకేతో కృతజ్ఞతలు తెలుపుతున్న ఘణపురం గ్రామస్తులు

**ఖిల్లాఘణపురం,జనవరి 8 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రం నుండి వయా జల్లాఘణపురం మీదుగా హైదరాబాద్ కు ప్రయాణికుల ఆకాంక్షల మేరకు బస్సులు నడపాలని కోరుతూ సామాజిక కార్యకర్త కమ్మరి గోపి వనపర్తి డిపో మేనేజర్ పరమేశ్వరి, వనపర్తి ఆర్టీసీ డిపో సీఐ చంద్రమౌళి కి వినతిపత్రం అందజేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం సోమవారం నేడు హైదరాబాద్ కు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సును పున:ప్రారంభిచినట్లు వనపర్తి డిపో మేనేజర్ పరమేశ్వరి తెలిపారు. సోమవారం నుండి ప్రతి రోజు ఉదయం 8గంటలకు ఘణపూర్ నుండి హైదరాబాద్ కు ఆర్టీసీ బస్సు నడిపిస్తామని తెలిపారు. కమ్మరి గోపి మాట్లాడుతూ అడిగిన వెంటనే ఘణపూర్ నుండి హైదరాబద్ కు ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకున్నందుకు డీఎం పరమేశ్వరి కి కృతజ్ఞతలు తెలిపారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజలు ప్రయాణికులు బస్సు సౌకర్య అవకాశాన్ని సద్వినియోగంచేసుకోని ఎల్లప్పుడు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేయాలని ఆర్టీసీ సంస్థను కాపాడుకోవాలని సూచించారు. ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరం అని అభివర్ణించారు. అనంతరం వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ పరమేశ్వర్ కి పూల బొకే అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లాటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక, దళితనాయకులు అడ్డాకుల రవీందర్ కుటుంబానికి రావుల పరామర్శ



రవీందర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్న టీడీపీ నాయకులు

**వనపర్తి టౌన్,జనవరి 8 ప్రభాతవార్త:** గోపాల్‌పేట, తాడిపత్రి గ్రామానికి చెందిన సామాజిక, దళితనేత అడ్డాకుల రవీందర్ ఇటీవల ప్రమాదంలో మరణించారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి మరణవార్త విని తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. రవీందర్ సామాజిక సేవకలిగిన వారని, దళిత బడుగు బలహీనా వర్గాలకు ఎన్నో సేవలు అందించారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు జోగు శాంతన్న ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయం అందించి ఫోన్ ద్వారా రవీందర్ సతీమణి అంజలి ని పరామర్శించి మనోధైర్యం తెలియజేసి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ రావుల మా కుటుంబానికి మొదటి నుండి అండగా ఉన్నారని పుట్టెడు దు:ఖంలో మా కుటుంబానికి అండగా నిలిచిన రావులకు ఋణ పడి ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఎ.రామచందర్, ఎ.జ్యోతినందన్, ఎ.కళ్యాణ్,కటిక మహేష్,కటికకృష్ణఅజీ,డోలు వెంకటయ్య,జె.చంద్రకాంత్, ఎ.ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



**కెటిదొడ్డి,జనవరి 8 ప్రభాతవార్త:** కెటిదొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడ్ గ్రామంలో సర్పంచ్ మాధవి కులకర్ణి దాత ఆధ్వర్యంలో చేతిరాళ్ల పందెం పోటీలను నిర్వహిచండం జరిగింది. చేతిరాళ్ల పందెంలో గెలుపొందిన వారికి సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి వీరేష్ రూ.5 వేలు, రెండో బహుమతి తెలుగు రాముడు రూ. 3 వేలు, మూడో బహుమతి రూ.2 వేలు, నాలుగో బహుమతి విక్రమ్ సింహారెడ్డి రూ. వెయ్యి అందజేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఇటువంటి క్రీడల్లో అభివృద్ధి రంగాల్లో మన గ్రామం ఎల్లప్పుడూ ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే శబరి శంకరవిలాస బైలాట కథపాత్రధారులు సర్పంచ్ ఉపసర్పంచ్‌లను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి కులకర్ణి, గ్రామ ప్రజలు, పెద్దలు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కో ఆప్షన్ సభ్యుడు టివి ఖాజా జన్మదినోత్సవం



**కోయిల్‌కొండ,జనవరి 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కోయిల్‌కొండలో మండల కో ఆప్షన్ సభ్యుడు టివి ఖాజా జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ తదితర నేతలు కో ఆప్షన్ సభ్యుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్‌చేశారు. కో ఆప్షన్ సభ్యులు రాజకీయ రంగంలో మరెన్నో ఉన్నత పదవులు పొందాలన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా రైతుసమన్వయ కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మోదీపూర్ సర్పంచ్ బి.రవి, నాయకులు భీంరెడ్డి, ఎంపిటిసిలు ఆంజనేయులు యాదవ్, వేముల జగన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14,15లలో కబడ్డీ టోర్నమెంట్

**గండీడ్, జనవరి8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని జానంపల్లి గ్రామంలో యువ జన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఈనెల 14,15 తేదీలలో కబడ్డి టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వంశీకృష్ణ, బాలవర్ధన్‌లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈనెల 13వ తేదీ వరకు తమ టీంల పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. మొదటి బహుమతి రూ. 10 వేలు, రెండో బహుమతి రూ.5 వేలు అందజేయనున్నారు.మిగతా వివరాలకు 0922988380,8328491477 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఘనంగా శివమాలస్వాముల పూజలు

**దేవరకద్ర,జనవరి 8 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో ఆదివారం వివిద గ్రామలలో శివమాలస్వాములు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో పుట్టపల్లి,కౌకుంట్ల, గోపన్‌పల్లి, రాజోళి, ఇస్రంపల్లి గ్రామాలలోని శివాలయాలలో ఈ పూజలు నిర్వహించారు. అలాగే ఆయా గ్రామాలలో శివమాలదీక్ష ధారణ కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. ఆయా శివాలయలలో పూజారి మఠం సురేశ్‌స్వామి అధ్వర్యంలో శివమాలదీక్ష ధారణ కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులు సైత ం వివమాలదీక్షలను చేప ట్టారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన శివస్వాములు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్‌లో 28.11 ఫీట్లకు తగ్గిన నీటిమట్ట

**దేవరకద్ర,జనవరి 8 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్ సాగర్‌లో ఆదివారం నీటిమట్టం 28.11ఫీట్లకు తగ్గింది. ఇదిఇలా ఉండగా ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు కుడి,ఎడమ కాలువల ద్వారా నీటిసరఫరా కొనసాగుతూనేఉంది. దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం రోజురోజుకు తగ్గుతూ వస్తుంది. గత నెల 25న ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు దేవరకద్ర,నారాయణపేట ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి,రాజేందర్‌రెడ్డిలు నీటిసరఫరాను ప్రారంభించిన విషయం విధితమే. ఈ నీటిసరఫరా దాదాపు 10 రోజుల పాటు ఏకధాటిగా కొనసాగుతుంది. అయితే ఆయకట్టుకు నీటిసరఫరా చేస్తుండటంతో ప్రాజెక్టు పరిదిలోని దేవరకద్ర,మరికల్,ధన్వాడ మండలాలకు చెందిన ఆయకట్టు రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. ప్రాజెక్టు నీటిని విడుదల చేశారన్న విషయం తెలుసుకొన్న పర్యాటకులువివిద ప్రాంతాలనుండి కోయిల్‌సాగర్‌ను చూడటానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



మంచినీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం


**కల్వకుర్తి, జనవరి 8, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటిశుద్ధి కేంద్రాన్ని జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు శుద్ధ జలాలు అందించాలనే లక్ష్యంతో మంచినీటిశుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బీజేపీ నాయకులు ఉన్నారు.

## లండన్‌కు వెళ్తున్న విద్యార్థికి ఘన సన్మానం



**కల్వకుర్తి, జనవరి 8, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన చెదురుపల్లి వినయ్‌కుమార్ అనే విద్యార్థి ఉన్నత చదువులకై లండన్ వెళ్తున్న శుభ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి టికెట్ ఖర్చులకు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆదివారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు చెదురుపల్లి వినయ్‌కుమార్‌ను అభినందిస్తూ శాలువాలతో సన్మానించి ఉన్నత చదువులు పూర్తి చేసుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని అకాంక్షించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నిజాముద్దిన్,వార్డు సభ్యులు భారతి సుధాకర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సామేల్, రామానుజన్, గ్రామస్తులు ఆదిరాల యాదయ్య, నామని శ్రీనివాస్, ఆవ తిరుపతి, బీరయ్య, రామస్వామి, భానుప్రసాద్, బాలయ్య, ఫౌండేషన్ సభ్యులు ఆవ గణేష్, షఫీ, రాజు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు తరలిన జిల్లా విద్యార్థులు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ విద్యార్థుల్లో భవిష్యత్తుకు సూ ఫ్ర్తి కలిగిస్తుందని, నిర్మల్ సైన్స్ ఫెయిర్ ప్రదర్శన విద్యార్థులకు విద్యాపరంగా మంచి ప్రయోజనం కలిగిస్తోందని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. నిర్మల్‌లో ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఆదివారం సాయంత్రం నాగర్‌కర్నూల్ పట్టణం నుంచి రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చే విద్యార్థులు ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆయన బయలుదేరారు. సైన్స్ ఫెయిర్ ప్రదర్శ నలు విద్యార్థులకు రానున్న రోజుల్లో వైద్య, శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రవేశం కల్పించేలా, ప్రవేశించాక బంగారు భవిష్యత్తు నిస్తుందన్నారు. సైన్స్ ఫశ్రీయిర్ ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని ఆలోచింపజేస్తుందన్నారు. ఈ ప్రదర్శనలు విద్యార్థులకు మంచి ప్రయోజనం కలుగుజేసుత ందని ఆయన తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సత్తా చాటి జాతీయ స్థాయి ప్రదర్శనలకు ఎంపికయ్యేలా జిల్లా విద్యార్థుల ప్రదర్శనలు నిలుస్తాయన్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయి

- జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి





వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**కోయిల్‌కొండ,జనవరి8 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మండల జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, గ్రామసర్పంచ్ బి. కృష్ణ, ఎస్సై శ్రీనయ్యలు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈనెల 12న నేషనల్ యూత్‌డే ఉన్నందున ఈ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి వాలీబాల్ క్రీడాకారులు రావడం చాలా సంతోషమన్నారు. వాలీబాల్ క్రీడా పోటీలలో ప్రతిభ కనబర్చిన వారికి తగిన బహుమతులు అందిస్తామన్నారు.

**రామన్నపల్లి గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభించిన జడ్పీటిసి...**

మండల పరిధిలోని రామన్నపల్లి గ్రామంలో ఆదివారం మండల జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి తూకారం స్మారక ఓపెన్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలలో ఓటమి చెందిన గెలుపుకు నాందిగా భావించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులు క్రీడా రంగంలో తమ ప్రతిభను చాలి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. గ్రామ సర్పంచ్ చక్రవర్తిగ్రామీణ ప్రాంతాలలో క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు మల్లయ్యయాదవ్, జిల్లా రైతు సమన్వయ కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు భీంరెడ్డి, మోదీపూర్ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి నియోజకవర్గంలో పోటీకి సన్నద్ధం

- వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన కోఆర్డినేటర్ ముకుంద నాయుడు

**వనపర్తి టౌన్,జనవరి 8 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మీ ఫంక్షన్‌హాల్ లో ఎన్నికల్లో పోటీ చేసే విషయం మీద జనసేన నియోజక వర్గాస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం తెలంగాణ ఇన్చార్జీ శంకర్ గౌడ్ ఆదేశానుసారం ఎన్నికల కార్యాచరణలో భాగంగా జనసేన పార్టీ వనపర్తి కోఆర్డినేటర్ ముకుంద నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించుకున్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని పోటీలో నిలిపేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కార్యాచరణ అందులో భాగంగా వనపర్తి నియోజకవర్గంలోని వివిధ సమస్యల గురించి పార్టీ బలోపేతం గ్రామ స్థాయిలో విస్తరణ గురించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసినట్టు పేర్కొన్నారు. బడుగు బలహీనవర్గాలకు పార్టీ అవకాశాలు కల్పిస్తుందని సామాజిక న్యాయం జనసేన ద్వారనే సాధ్యమని ప్రజలకు వివరించాలని సూచించారు. జనసేన పార్టీ సామాన్యులకు, యువతకి పెద్దపీట వేస్తుందని యువకులను, నాయకులుగా తయారు చేయడమే జనసేన లక్ష్యం అని తెలిపారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని రేపటి నుండి ప్రతి గ్రామంలో పర్యటించి స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, యువతలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వచ్చే ఎన్నికల్లో పార్టీని పోటీల్లో ఉంచి కీలకమైన ఓటింగ్ సాధిస్తామని ముకుంద నాయుడు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తికోఆర్డినేటర్ ముకుంద నాయుడు, నియోజకవర్గం నాయకులు బాలకృష్ణ, శరత్ గౌడ్, సురేష్ యాదవ్, శేఖర, ఉత్తేజ్, ఆర్.కష్ణ,రమాకాంత్, అక్షయ్ కుమార్, శివ, మనిబాబు, రాములు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



కొత్తకోట బెల్ట్ గ్రేడింగ్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో సీనియర్ కరాటే మాస్టర్లు

**వనపర్తి కొత్తకోట,జనవరి 8 ప్రభాతవార్త:** పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ షోటో ఖాన్ కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులకు ఆదివారం బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించినట్లు మాస్టర్ అబ్దుల్ నభీ తెలిపారు. కొత్తకోట పట్టణ కేంద్రంతో పాటు పాలెం, రామనంతపురం, మదనాపురం కు చెందిన 100మంది విద్యార్థులు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో పాల్గొన్నారు. కిక్స్, కటాస్, కుమితే, కాంబేనేషనర్స్, బ్యాలెన్స్, జంపింగ్‌నేషన్ వంటి విభాగాల్లో పరీక్షలు నిర్వహించగా ఎల్లో బెల్ట్ 30మంది, గ్రీన్ బెల్ట్ 20మంది, ఆరెంజ్ బెల్ట్ 25మంది, బ్లూ బెల్ట్ 20 మంది, మెరూన్ బెల్ట్ 3, బ్రౌన్ 2 ఉన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్లు జాఫర్, హారీష్ యాదవ్, సాధిక్, పరమేష్, జాంగీర్, ఇంతియాజ్, మంజునాథ్, శివ,రాజు తదితరులు ఉన్నారు.

## పీయూలో ముగిసిన అంతర్జాతీయ సదస్సు



పీయూ మాజీ వీసీని సన్మానిస్తున్న వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్, మలేషియా ప్రొఫెసర్లు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,జనవరి8,ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయంలో రెండు రోజులు పాటు జరిగిన రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్,ఫిట్‌నెస్ 2022 అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సు ఆదివారం ముగిసింది. పీయూ మాజీ వీసీ రాజారత్నం ముఖ్య అతిథిగా, పీయూ వీసీ లక్ష్మీ కాంత్‌రాథోడ్ హాజరయ్యారు. అంతర్జాతీయ, భారతదేశం నలు మూలల నుంచి 350మంది ప్రతినిధులు పాల్గొన్నారు. బ్రహ్మ కుమారీస్ వసంత,బ్రహ్మకుమారీస్ గిరీష్ క్రీడలకు సంబంధించి మెంటల్ విజనరీ అండ్ మైండ్ అనే అంశంపై అవగాహన కల్పించారు. డాక్టర్ భక్తియార్ చౌదరి స్పోర్ట్స్ మెడిసిన్‌పై ఉపన్యాసం ఇచ్చారు.పీయూ మాజీ వీసీని మలేషియా ప్రతినిధులు, ప్రొఫెసర్లు సన్మానించారు. కార్యక్రమంలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేశ్, మలేషియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ లిమ్ బెన్‌హుయ్,గురుదీప్ సింగ్,భారతీయ విశ్వవిద్యాలయం సంఘం మాజీ సభ్యుడు నీరజ్ జైన్,మాజీ స్పోర్ట్స్ డైరెక్టర్ రాజశేకుమార్, ప్రొఫెసర్లు దీప్లా,పిండి పవన్‌కుమార్,సోమలింగం, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## బిజెపి యువమోర్చా కార్యదర్శిగా అరుణ్‌కుమార్ ఎన్నిక



నియామక పత్రం అందజేస్తున్న డికె అరుణ

**గద్వాల టౌన్,జనవరి 8 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెవైఎం జిల్లా అధ్యక్షులు మీర్జాపూర్ వెంకటేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెవైఎం జిల్లా కార్యదర్శిగా అరుణ్ కుమార్ ఎన్నికైన సందర్భంగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణమ్మ చేతుల మీదుగా నియామక పత్రం అందుకోవడం జరిగింది. అనంతరం బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణమ్మను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి టపాల తరుణ్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు హేమకర్, నీలపు ఈశ్వర్, బిజెవైఎం జిల్లా కార్యదర్శులు దిల్లీవాల క్రిష్ణ, రాజశేఖర్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

**శ్రీరంగాపురం,జనవరి 8 ప్రభాతవార్త:** మండల పోలీసుశాఖ ఆధ్వర్యంలో జనవరి 12న నేషనల్ యూత్ డే సందర్భంగా ఆదివారం నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. ఈ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమంలో మండల పోలీస్ సిబ్బంది, ఎస్ఐ కేటి మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీపీ ఆర్.గాయిత్రి పృథ్వీరాజ్, మండల జడ్పీటీసీ ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్, గ్రామ సర్పంచ్ బి.వినిలరాణి కురుమయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి.వినిల రాణి కురుమయ్య రిబ్బన్ కట్ చేసి మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ విన్నర్స్‌గా సిట్టిరాజుల శివ టీం గెలుపొందింది. అలాగే రన్నర్స్ గా ఎం.గంగాధర్ యాదవ్ టీం నిలిచింది గెలుపొందిన టీం లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. క్రీడాకారులు, గ్రామ యువకులు,రైతులవివిధసంఘాల నాయకులు పాల్గొన్నారు.



వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

**CITATION**
**IN THE COURT OF HON'BLE II ADDL.SR.CIVIL JUDGE:AT RAICHUR**
**O.S.NO.07/2019**

1) Sanna Narasimhalu, S/o. Late. Balla Narasayya@ Narasayya, Age: 81 Years,
2) Mahalingappa, S/o. Late: Sanna Tikkanna, Age: 58 Years,
3) Narasimhalu, S/o. Late. Sanna Tikkanna, Age: 45 Years,
4) Hemareddy, S/o. Late. Sanna Tikkanna, Age: 41 Years,
5) Mallareddy, S/o. Narasimhalu, Age: 33 Years, All are Agriculture, R/o. Rajalabanda, Raichur.

...Petitioners

VERSUS

Dooda Thikkanna and Others

...Respondents

To,
1)(d) Dodda Yarramma, D/o. Dodda Thikkanna, Age: 47 Years, Occ: House hold, R/o. Pulikall Rajapuram, Mandalam Ija, Dist: Gadwal (TS)

WHEREAS the above named Petitioners have filed the above suit for seeking the relief of partition & separate possession and other reliefs against you and others in respect of suit schedule properties. Through this notice you are he reby summoned to appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some persons able to answer all such questions, on the **15-2-2023 at 11.00 AM** to answer the claim, and you are directed to produce on that day all the document upon which you intended to rely in support of your of your defense.Take notice that, in default of your appearance on the day before mentioned, the suit be heard and determined in your absence. Given under my hand and seal of this court on this **7th day of Jan 2023.**

**// By Order of the Court//**

**Sd/- RATNAKAR.M**
Advocate
Chief Ministerial Officer,
II Addl.Sr.Civil Judge Court, Raichur,
Raichur for petitioners/Plaintiffs.

## టీయూడబ్ల్యూజే మహాసభలకు తరలిన జర్నలిస్టులు



టీయూడబ్ల్యూజే మహాసభలకు తరలి వెళ్తున్న జర్నలిస్టులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ పటాన్ చెరులోని జీఎంఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ద్వితీయ మహాసభ, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయూ 10వ ప్లీనరీకి నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి యూనియన్ నాయకులు భారీగా తరలివెళ్లారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాలతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి జర్నలిస్టులు తరలివెళ్లారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ఆదివారం ఉదయం టీయూడబ్ల్యూజే హెచ్ 143 యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ మహాసభలకు వెళ్లే వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. తరలివెళ్లిన వారిలో జెమిని సురేష్, దినకర్‌రావు, చంద్రశేఖర్ రావు, అహ్మదుల్లాఖాన్, రాజేష్‌గౌడ్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై దాడి చేసిన బీఆర్ఎస్ వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలి



అడిషనల్ ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లాలోని బిజనపల్లి మండలం మమ్మాయిపల్లి గ్రామంలోని మార్కండేయ ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలపై బీఆర్ఎస్ నాయకులు దాడి చేశారు. దాడి ఘటనను ఖండిస్తూ మాజీ మంత్రి వర్యులు డాక్టర్ నాగం జనార్ధన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు మల్లురవి, డీసీసీ జిల్లా అధ్యక్షులు చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా నాయకులు జగదీశ్వర్ రావుతో పాటు మరికొంత మంది నాయకులతో కలిసి ఆదివారం అడిషనల్ ఎస్పీ రామేశ్వర్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రాజెక్టు సందర్శనకు వెళ్లిన నాయకులపై దాడి చేయడం హేయమైన చర్య అని, దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 12,13 తేదీలలో కబడ్డి పోటీలు

**ఇటిక్యాల, జనవరి 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో సంక్రాంతి పండగ సందర్భంగా ఈ నెల 12,13 తేదీలలో ఓపెన్ టు ఆల్ కబడ్డి టోర్నమెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నాగరాజు యాదవ్, దశరథం సాగర్, అబ్దుల్లా, అశోక్‌కుమార్, కిశోర్‌లు తెలిపారు. మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు సోమనాద్రి విదేశాలలో స్థిరపడిన ఆయన తల్లి జ్ఞాపకార్థం పోతురాజు శంకరమ్మ సేవాదళ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈనెల 12,13 వ తేదీలలో ఎర్రబలి చౌరస్తాలో ఓపెన్ టు ఆల్ కబడ్డి టోర్నమెంట్ పోటీలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 11వ తేదీ సాయంత్రంలోగా ఎంట్రీ ఫీజు రూ. 500లు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి దాత ఎన్నారై పోతురాజు సోమనాద్రి ముందుకు రాగా, మొదటి బహుమతి రూ. 25,116, రెండవ బహుమతి రూ. 15,116, మూడవ బహుమతి రూ.10,116లు, నాలుగో బహుమతి రూ.5,116లు క్రీడాకారులకు అందిస్తున్నట్లు వారు తెలిపారు. నిబంధనలప్రకారం క్రీడలనుకొనసాగిస్తున్నట్లుఇతర సమాచారం కొరకు 9381133750, 9550856143, 8247594779 నంబర్లను సంప్రదించవచ్చని వారు వివరించారు.

## సీఎం కెసిఆర్ ప్రధాని కావాలని ప్రగతి భవన్‌కు పాదయాత్ర



**ఇటిక్యాల, జనవరి 8 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ ప్రధాని కావాలని ఆకాంక్షిస్తూ మండల పరిధిలోని వేముల గ్రామానికి చెందిన మాజీ సీఆర్పీ జవాన్ ఆనంద్ ఆదివారం గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి ప్రగతి భవన్‌కు పాదయాత్ర ప్రారంభించారు. ఆనంద్ పాదయాత్రకు మద్దతుగా మండల భారాసాపార్టీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, శ్యామ్‌రావు, మహేష్ యాదవ్‌ల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆనంద్ పాదయాత్ర ప్రగతి భవన్‌కు ప్రారంభించారు. మూడురోజుల్లో ప్రగతి భవన్‌కు చేరుకునేలా ఆనంద్ పాదయాత్ర సాగించనున్నారు. కార్యక్రమంలో పరశురాం, కిరణ్, దేవదాసు, నరసింహ, రాము, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మున్సిపల్‌చైర్మన్



బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, జనవరి 8, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో ఇటీవల మృతి చెందిన చింతమోని నారాయణ, నూనె ఎల్లమ్మ, నూనె వెంకటయ్యల మాతృమూర్తి కుటుంబాలతో పాటు అనారోగ్యంతో బాధపడుతున్న వడ్డె దుర్గయ్య, నిరంజన్, బుడగ జంగాల ఎల్లయ్య కుటుంబాలను కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆదివారం పరామర్శించారు. ఒక్కొ కుటుంబానికి రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్ధన్‌రెడ్డి, నాయకులు సిద్ధప్ప, యాదయ్య, మల్లయ్య, ఆంజనేయులు, పర్వతాలు, సురేష్ తదితరులు ఉన్నారు.

## 22 నుండి 26 వరకు జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**ఇటిక్యాల, జనవరి 8 ప్రభాతవార్త :** జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 22 నుండి 26వ తేదీ వరకు అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నట్లు అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం, ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ యువ పురందర్‌కుమార్‌లు తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం అలంపూర్ ఎమ్మెల్యే జోగులాంబ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆహ్వాన పత్రిక, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహిస్తున్న జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ కమిటి, అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సహాయక చర్యలు పూర్తిస్థాయిలో చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మనోరమ, ఈఓ పురందర కుమార్, బారాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంకొండలో ఘనంగా స్వామివారి తిరుచ్చిసేవ

**దేవరకద్ర, జనవరి8 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు, భక్తుల హరి నామశ్చరణ, కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భుక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్బగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవ పై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు, బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలిసభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.



మన్యంకొండలో తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

## పాలమూరు రెడ్డి సేవా సమితి కల్వకుర్తి నియోజకవర్గ కమిటీ ఎన్నిక



నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎన్నికల అధికారి శ్యాంసుందర్

**వెల్దండ, జనవరి 8, ప్రభాతవార్త:** పాలమూరు రెడ్డి సేవా సమితి కల్వకుర్తి నియోజకవర్గ నూతన కమిటీని తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో రెడ్డి బంధువులు ఏకమై ఎన్నికల అధికారి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నియోజకవర్గ నూతన కమిటీ అధ్యక్షులుగా పసుల శేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంద అరవింద్‌రెడ్డి, కోశాధికారిగా గోలి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా యెన్నం రాజేందర్‌రెడ్డి, ధ్యాప వెంకట్‌రెడ్డి, బాజిరెడ్డి మోహన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు పల్లా విజయలక్ష్మి, చల్లా సురేందర్‌రెడ్డి, చల్లా కొండల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కసిరెడ్డి పురుషోత్తంరెడ్డి, యెన్నం నర్సింహ్మారెడ్డి, బండెలా అనసూయమ్మ, నేరటి కృష్ణారెడ్డి, సుధాకర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు.

**మహిళా కమిటీ ఎన్నిక:** మహిళా కమిటీ గౌరవ అధ్యక్షులుగా తోడేటి భారతి, అధ్యక్షురాలుగా మిర్యాల పావని, ఉపాధ్యక్షులుగాతలసాని సునిత, ప్రధాన కార్యదర్శిగా తోడేటి పావని, సహాయ కార్యదర్శులుగా కుడుముల పద్మ, కార ్యవర్గ సభ్యురాలుగా శైలజ, లత, టీ.శైలజ, పి.లలితమ్మలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన పసుల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సోదరుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు.

**రెడ్డి సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ:** పాలమూరు రెడ్డి సేవా సమితి కల్వకుర్తి నియోజకవర్గ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణను తోడేటి చెన్నారెడ్డి గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, వెల్దండ మండలబీఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు, వెల్దండగ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, వెల్దండ, వంగూరు మండలాల జెడ్పీటీసీలు ధ్యాప విజితారెడ్డి, కేవీఎన్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణలో పి.శ్రీనివాస్‌రెడ్డి, నాలపురం శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, వరప్రసాద్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



పాలమూరు రెడ్డి సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

## ఘనంగా అయ్యప్పస్వాముల ఇరుముడిధారణ

**-గురుస్వామి కరుణంరాజు అధ్వర్యంలో పూజలు**

**దేవరకద్ర, జనవరి8 ప్రభాతవార్త:** దేవరకద్రలో ఆదివారం అయ్యప్పస్వాముల ఇరుముడిధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో గురుస్వాములు కరుణంరాజు, బాల్‌రాజ్ స్వాముల అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో, భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజల అనంతరం అయ్యప్పస్వాముల ఇరుముడిధారణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్పమాలలు వేసిన స్వాములంతా ఇరుముడిధారణ చేశారు. వివిధ ప్రాంతాలనుండి వచ్చిన అయ్యప్పస్వాముల బందువులు వారికి పూతన వస్త్రాలను అందజేశారు. దీంతో స్థానిక ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం భక్తిపారవశ్యంతో పులకించి పోయింది. అలాగే అయ్యప్పస్వాములు సద్ది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇరు ముడి ధారణ అనంతరందాదాపు 30మంది అయ్యప్పస్వాములు శబరిమలకు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వా ముల బందువులు, భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. దీంతో ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం అయ్యప్పస్వాములతో కిటకిటలాడింది.



దేవరకద్రలో అయ్యప్పస్వాముల ఇరుముడిధారణ

## క్రీడల ద్వారా విద్యార్థుల్లో మానసికోల్లాసం పెంపొందుతుంది

- నెహ్రూ యువకేంద్ర ఉమ్మడి యువజన అధికారి వి.కోటానాయక్
- బాలానగర్ గురుకుల పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో పాటల పోటీలు

**రాజాపూర్, జనవరి 8 ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యార్థి దశలో వివిధ రకాల క్రీడలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు శారీరక ధృఢత్వం ఏర్పడుతుందని నెహ్రూ యువకేంద్ర ఉమ్మడి యువజన అధికారి వి. కోటానాయక్ పేర్కొన్నారు. ఆదివారంబాలనగరం మండల కేంద్రంలోని గురుకుల కళాశాల, పాఠశాలలో నెహ్రూ యువ కేంద్రాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. భారత ప్రభుత్వ యువజన సర్వీసు క్రీడా శాఖ ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని వెల్లడించారు. ముఖ్యంగా కబడ్డీ, హ్యాండ్‌బాల్, బాస్కెట్‌బాల్, కోకో తదితర ఆటల పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ ఆటల పోటీల వలన విద్యార్థులు మానసికంగా ఒత్తిడిని దూరం చేయడంతో పాటు స్నేహపూర్వక వాతావరణం ఏర్పరుస్తుందని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యతో పాటు ఆటలు ఆడటం వల్ల మానసికంగా ప్రశాంతంగా ఉండడమే కాకుండా అడ్డంకులనుఅధిగమించేందుకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో చింతకుంట యువజన సంఘం ప్రెసిడెంట్ ఆర్కె రమేష్ నాయక్, పీఈటి రవి, రాజు, ఎన్‌వైకె వాలంటరీ రాజేష్ నాయక్, శివ, పవన్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

## ఎస్టీ వసతి గృహాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 8, ప్రభాతవార్త:** బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో ఉన్న ఎస్టీ వసతి గృహాన్ని ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనాలను పరీక్షించి కాసేపు వడ్డిస్తూ అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేవారు. విద్యార్థులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన చదువు ఉండాలని, విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు అందేలా మీ యొక్క చదువు ఉపయోగపడాలని కోరారు. ప్రభుత్వం అన్ని విధాల సంక్షేమ వసతి గృహాలకు అన్ని వసతులు కల్పిస్తూ మెరుగైన విద్యను అందిస్తున్నదని, అందుకు విద్యార్థులు కూడా ఇష్టంగా చదువుతూ ముందుకు పోవాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

## ఘనంగా బిఆర్ఎస్ నాయకుడి జన్మదినోత్సవం

**రాజాపూర్, జనవరి 8 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంఛార్జి విజయకుమార్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. విజయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, నర్సింగ్‌తండా, వార్డు మెంబర్, ఇబ్రహీంపల్లి యాదయ్యల ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలోని సత్యేశ్వర ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. అలాగే బిఆర్ఎస్ రాజాపూర్ టౌన్ యూత్‌వింగ్ అధ్యక్షులు పాల్కొండ నవీన్ ఆధ్వర్యంలో రాజాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఇబ్రహీంపల్లిలో శివస్వాములకు నర్సింగ్‌తండా ఉపసర్పంచ్ మొగిలి మైపాల్ ఒకరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ రాజాపూర్ మండల అధ్యక్షుడు బంగారి వెంకటేష్, నాయకులు జనార్ధన్‌గౌడ్, ఉపసర్పంచ్ రాజునాయక్, రాజాపూర్ టౌన్ ఎస్సీ ప్రెసిడెంట్ హన్మగళ్ల హనుమంతు, రాజాపూర్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ పాల్కొండ నవీన్, యూత్‌వింగ్ నాయకులు ఇబ్రహీంపల్లి లక్ష్మయ్య, యారోనిపల్లి రమేష్, ఈటా వెంకటేష్, నర్సింగ్ తండా నరసింహ, బిజెపి పార్టీ ఓబిసి మండల ఉపాధ్యక్షులు ఆర్కె యాదగిరి, మొగిలి ప్రవీణ్, గురుస్వామి చెన్నయ్య, ధనరాజ్‌స్వామి, సాయిసామి, శివస్వాములు తదితరులు పాల్గొన్నారు.



పండ్లు పంపణీ చేస్తున్న దృశ్యం

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న దృశ్యం

**అడ్డాకుల, జనవరి 8 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం కన్మనూర్ గ్రామంలో నవభారత యువజన సంఘం ఆధ్వర్యంలో 28వ సంవత్సరం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్‌ను అడ్డాకుల మండల ఎస్సై విజయ్‌కుమార్ టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుమతమ, భీంరెడ్డి, ఉపసర్పంచ్ రాజవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి గణేష్, రాజావర్ధన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, అంజిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కురుమూర్తి యాదవ్, రాఘవేంద్ర సాగర్, రమేష్ సాగర్, నాగరాజు, యువకులు పాల్గొన్నారు.

## వేధింపులు భరించలేక వ్యక్తి ఆత్మహత్య

**కోయిల్‌కొండ, జనవరి 8 ప్రభాతవార్త:** వేధింపులు భరించలేక జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని లింగాల్‌చెడ్ తండాలో చోటు చేసుకుంది. పోలీసుల కథనంమేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. లింగాల్‌చెడ్ తండాకు చెందిన వెంకటేష్ నాయక్‌ను తన సొంత ఇంటి విషయంలో బాత్‌రూం విషయంలో ఇదే తండాకు చెందిన కడావత్ వెంకట్ గతనెల 21వ తేదీన పంచాయతీ పెట్టి నానా ఇబ్బందులు పెట్టడంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా మృతి చెందినట్లు వెంకటేష్ నాయక్ అన్న కిషన్ నాయక్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బియ్యం, కందిపప్పు సాహిత్యం లెక్కింపు



స్వామివారి సాహిత్యాన్ని లెక్కిస్తున్న దృశ్యం

**మల్దకల్, జనవరి 8 ప్రభాతవార్త :** మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులు సమర్పించిన బియ్యం, కందిపప్పు సాహిత్యాన్ని ఆదివారం ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, కార్యనిర్వహణాధికారి సత్యచంద్రారెడ్డి, వాల్మీకి పూజారుల సమక్షంలో విప్పడం జరిగింది. బియ్యం 43 క్వింటాళ్ల 50 కిలోలు, కందిపప్పు 1 క్వింటాలు 50 కిలోలు లభించినట్లు వారు తెలిపారు. కందిపప్పు, బియ్యం సంవత్సరం పొడవునా ప్రతిరోజుస్వామి నివేదన కొరకు వినియోగిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి పూజారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఇటిక్యాల, జనవరి 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉదండాపురం గ్రామానికి చెందిన వడ్డెనరసింహులు కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో పురుగుల మందు సేవించి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో సమాచారం తెలుసుకున్న మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన పోతురాజు శంకరమ్మ సేవాదళ్ సభ్యులు భౌతిక కాయానికి నివాళులర్పించి బాధిత కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించినట్లు సభ్యులు టి. కృష్ణ, సి. కళ్యాణ్, కె. నారాయణ, సాయన్న తదితరులు తెలిపారు.

